# చిలుక మరియు పిచ్చుక

అనగనగా ఒక రైతు ఉండే వాడు. అతనితో పాటు ఒక చిలుక మరియు పిచ్చుక ఉండేవి. చిలుక మంచి అలవాట్లను కలిగి ఉండేది. అది ఉదయమే "శుభోదయం" అని పలకరించేది. తాను ఉండే ప్రదేశాన్ని చాలా పరిశుభ్రంగా ఉంచుకునేది.

కానీ పిచ్చుక మాత్రం అలా కాదు. ఎప్పుడు అల్లరిగా ఉండేది. మరియు తాను ఉండే ప్రదేశాన్ని అపరిశుభ్రంగా ఉంచుకునేది. అందుకే ఆ రైతు పిచ్చుక కంటే చిలుకను ఇష్టపడేవాడు.

ఆ పిచ్చుక బాధపడింది. తర్వాత పిచ్చుక కూడా తాను ఉండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోసాగింది. అప్పటి నుండి రైతు చిలుక మరియు పిచ్చుకను రెండింటిని ఇష్ట పడ్డాడు. పిచ్చుక ఎంతో సంతోషించింది.

## కథలోని నీతి:-

పరిశుభ్రత దైవత్వంతో సమానం

ms badi.com

LIVEWORKSHEETS